
సామాన్యుడి ఆయుధం
# తెలంగాణ ప్రభ
డిజిటల్
సోమవారం, జూలై 15, 2024



తెలంగాణ, ప్రభ (సిరిసిల్ల) : సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలని కరీంనగర్ ఎంపీ, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి పరిశ్రమల నిర్వాహకులు వివరించారు. ఆదివారం బిజెపి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఆడేపు రవి ఆధ్వర్యంలో మంత్రిని కలిసిన నేతలు సిరిసిల్ల పవర్లు పరిశ్రమ పరిస్థితులను మంత్రికి వివరించి ప్రభుత్వ ఆర్డర్లు అందించాలని కోరుతూ పలు సమస్యలపై చర్చించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, పాలిస్టర్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆడెపు భాస్కర్ అంకాలపు రవి, దూస రమేష్, మండల బాలరాజు, బండారి అశోక్, బూట్ల సతీష్, చేనేత వస్త్ర వ్యాపార సంఘం నాయకులు తాటిపాముల దామోదర్, గౌడ రాజు, విష్ణు, కట్టెకోల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్డర్లు ఇప్పించండి

## రక్షణశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కలిసిన సిరిసిల్ల నేతలు

# దివ్యాంగులకు ఫోన్ మెసేజ్ ఇవ్వాలి

## దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా నాయకురాలు ఆకుల సంధ్య

తెలంగాణ, ప్రభ (సిరిసిల్ల) : దివ్యాంగులు సదరన్ క్యాంపులో సర్టిఫికెట్ కోసం స్లాట్ చేసుకున్నప్పుడు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని దివ్యంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు ఆకుల సంధ్య కోరారు. ఆదివారం జరిగిన దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశంలో ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల వద్ద పెద్ద ఫోన్లు లేకపోవడం వల్ల మెసేజ్ ద్వారా ఇచ్చే సమాచారాలు వినియోగించుకోలేకపోతున్నారని ఫోన్ చేసి సమాచారం అందించేలా చూడాలని కోరారు. రైల్వే కన్సెషన్ పాస్ పొందడానికి సదరన్ సర్టిఫికెట్, ఆధార్ ప్రూఫ్ తో అప్లోడ్ చేసుకోవాలని దివ్యాంగులను కోరారు.



సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342



## గ్రంథాలయ చైర్మన్ రియాజ్‌కు శుభాకాంక్షలు

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రియాజ్ కు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలిగి శ్రీనివాస్ రెడ్డి, రాజు యాదవ్, కూన చింటూ గౌడ్, కుమార్ యాదవ్, శివారెడ్డి, మహిళా నాయకురాలు యాదమ్మ, సుజాత, లలిత, అచ్చమ్మ, పద్మ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.



## బోనమెత్తిన మాజీ స్పీకర్ దంపతులు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం బాన్సువాడ పట్టణంలోని సంగమేశ్వర కాలనీ తడ్కోల్ డబల్ బెడ్ రూమ్ కాలనీలో ఆషాడ మాసం పురస్కరించుకొని బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగకు ముఖ్య అతిధిగా మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి దంపతులు సతి సమేతంగా పాల్గొని బోనం ఎత్తుకొని ఉత్సవాల్లో పాల్గొన్నారు. బోనాల పండుగ సందర్భంగా పట్టణ ప్రజలకు ప్రజాప్రతినిధులకు భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ... పాడిపంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో బాన్సువాడ ప్రజా ప్రతినిధులు కాలనీ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ జెడ్పీటీసీకి సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధిలోని ఏక్లాస్ పూర్ గ్రామంలో మాజీ జెడ్పిటిసి శంకర్ పటేల్ పదవీకాలం ముగియడంతో ఆయన నివాస గృహంలో సహకార సంఘ డైరెక్టర్ పీరియా నాయక్, మాజీ ఉపసర్పంచ్ చందర్ నాయక్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన ఇలాంటి పదవులు మరెన్నో ఆశించాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు. ఎల్లవేళలా ఆయన ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని వేడుకుంటున్నామని అన్నారు.

# జర్నలిస్ట్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు వినతిపత్రం



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ను కలిసి కాలనీలో నెలకొని ఉన్న సమస్యలైన కమ్యూనిటీ హాల్, పార్క్ , ప్లే గ్రౌండ్, చెర్ల ఎల్లమ్మ దేవాలయానికి రోడ్డు ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామని అందులో భాగంగానే ఇప్పటికే జర్నలిస్ట్ కాలనీలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, వీధి దీపాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను చేపట్టామని ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే త్వరలోనే పరిష్కరించి మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత జర్నలిస్టు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆస్కాని మారుతి సాగర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కర్ల లాలయ్య, కార్యవర్గ సభ్యులు జగదీష్, వెంకట్, లింగస్వామి, సత్యనారాయణ, కృష్ణారావు, శ్రీనివాస్, మారుతి కుమార్, నరేంద్ర చారి, సుధాకర్ రెడ్డి, రాము యాదవ్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్నాను విజయవంతం చేయండి



**తెలంగాణ, ప్రభ (సిరిసిల్ల) :** వస్త్ర పరిశ్రమలోని సమస్యలను పరిష్కరించి ఆత్మహత్యలను నివారించాలని కోరుతూ ఈనెల 15 చేనేత జౌళి శాఖ కార్యాలయం ఎదుట జరిగే ధర్నా విజయవంతం చేయాలని పవర్లూమ్ కార్మిక సంఘం నాయకులు పంతం రవి కోరారు. ఆదివారం ఆసాముల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ధర్నాకు సంబంధించిన గోడ ప్రతులను బీవై.నగర్ జండా చౌరస్తా వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ నేత కార్మికుల సమస్యలపై ప్రభుత్వం ఎన్ని ఆందోళన చేసిన స్పందించడం లేదని ఆరోపించారు. పరిశ్రలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జరుగుతున్న ధర్నా కార్యక్రమంలో పరిశ్రమలోని కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గాజుల వేణు, లింగం, కొక్కుల రాజు, గాజుల సతీష్, రాజమల్లు, నల్ల మార్కండేయులు పాల్గొన్నారు.

## దంత వైద్యుల కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్ష కార్యదర్శులుగా డాక్టర్ సతీష్‌కుమార్, పి.రాజు

**తెలంగాణ, ప్రభ (సిరిసిల్ల) :** కరీంనగర్ డెంటల్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం సిరిసిల్లలో ప్రైవేటు వసతి గృహంలో జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ .ఎస్.సతీష్ కుమార్ సెక్రెటరీగా డాక్టర్ ,పి. రాజు ఎన్నికైనారు. ఆహ్వానితులుగా డాక్టర్. భాస్కర్ రెడ్డి ,డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ .శివ సంతోష్, డాక్టర్ గోపికృష్ణ, డాక్టర్ దోర్నాల శ్యాంసుందర్ రెడ్డి, డాక్టర్ .విజయకుమార్, డాక్టర్. కె రాజేందర్, మహిళ దంత వైద్యులు జ్యోతి, స్నేహ,జవాలి రెడ్డి,సుష్మిత, ఆకాంక్ష, ప్రియాంక, సభ్యులు పాల్గొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుంచి 70 మంది దంత వైద్యులు పాల్గొన్నారు. దంత వైద్యుల సభ్యుల సమస్యల పరిష్కారానికి సంక్షేమానికి కృషి చేస్తామని అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. కార్యవర్గాన్ని పలువురు డాక్టర్లు శుభాకాంక్షలు తెలిపారు.





## నిరుద్యోగుల న్యాయబద్ధ డిమాండ్లను పరిష్కరించాలి

### బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్‌యాదవ్

**తెలంగాణ, ప్రభ (సిరిసిల్ల) :** నిరుద్యోగుల న్యాయబద్ధమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణం పరిష్కరించాలని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



# బీసీ హాస్టల్లో విద్యార్థుల ఆందోళన

**తెలంగాణ ప్రభ (నర్సాపూర్) :** నర్సాపూర్ నియోజకవర్గం లోని హత్నూర మండల కేంద్రమైన బీసీ హాస్టల్లో ఆదివారం విద్యార్థులు 9.30 గంటల వరకు టిఫిన్ పెట్టలేదని, ముగ్గురు సిబ్బంది ఉన్నప్పటికీ ఒక్కరు కూడా లేరని విద్యార్థులు ఆందోళన చేశారు. హాస్టల్లో సుమారు 80 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఆదివారం ఇతర కారణాలవల్ల కొంతమంది ఇంటికి వెళ్లిన సుమారు 30 మంది వరకు హాస్టల్లో విద్యార్థులు ఉన్నారు. ఇన్చార్జి వార్డెన్ బద్రి ప్రసాద్ తో పాటు వంట మనిషి, కామెంట్ వాచ్మెన్ ఇద్దరు ఉండాలి.

కానీ ఏ ఒక్కరూ కూడా హాజరు కాకపోవడం ప్రైవేట్ ఓ మహిళను వంట మనిషిగా పెట్టుకున్నారు. విద్యార్థులకు సమయపాలన పాటించకుండా మెను ప్రకారం కాకుండా ఇష్టం వచ్చిన రీతిలో భోజనం టిఫిన్ అందిస్తున్నారు. వారానికి ఒకసారి కూడా కోడి గుడ్లు ఇవ్వడం లేదని విద్యార్థులు ఆరోపించారు. ఈ విషయమై వార్డెన్ వివరణ కోరగా పొరపాటు జరిగిందని ఇలాంటి పొరపాటు మళ్లీ జరగదని తెలిపారు. గతంలో కూడా ఇలాంటి ఘటన జరిగాయని.. కానీ కానీ అవేవీ పట్టనట్లు వార్డెన్ వ్యవహరిస్తున్న విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పై అధికారులు తమ ఆకలి బాధను అర్థం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# గుమ్మడి ఫౌండేషన్ సందర్శించిన ఈఎన్‌టీ డాక్టర్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల పరిధిలోని ఎక్లాస్ పూర్ క్యాంప్ గుమ్మడి ఫౌండేషన్ ఆశ్రమాన్ని హైదరాబాద్ ఎర్రగడ్డ డాక్టర్ ఇఎన్టి సర్జన్ సందర్శించారు. ఆశ్రమంలోని పిల్లల ఆరోగ్య చెకప్ నిర్వహించారు. వారితో మాట్లాడుతూ ..యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఆశ్రమానికి ఆయన వంతుగా 30 వేల రూపాయలను విరాళం అందజేశారు. రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ ఇంటలిజెన్స్ డిపార్ట్మెంట్ లీగల్ అడ్వైజర్ సంజయ్ శివరాం సందర్శించి పిల్లలకి ఆర్మీలో ఉండే సెలక్షన్ క్రమశిక్షణ విధివిధానాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఫౌండేషన్ నిర్వాహకులు మధు హైదరాబాద్ ఎర్రగడ్డ ఆస్పత్రి ఈఎన్టీ డాక్టర్, ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ లీగల్ అడ్వైజర్ సంజయ్ శివరాం పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో పలువురు మహిళల చేరిక



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** సూరారం డివిజన్ నెహ్రూ నగర్ కు చెందిన బిఆర్ఎస్ మాజీ వార్డ్ మెంబర్ అరుణ శ్యామల వారితోపాటు సుమారు 50 మంది మహిళలు కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కొలను మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారని పేద ప్రజల పక్షాన వారి సమస్యలను పరిష్కరిస్తూ మా ప్రభుత్వంలో ప్రజాపాలన కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్, సూరారం డివిజన్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ ముదిరాజ్, సురేందర్ రెడ్డి, జగన్ ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, అబ్బు, తదితరులు పాల్గొన్నారు.



## ఘన సన్మానం

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని శనివారం ఏఎస్ ఫంక్షన్ హాల్ లో జెడ్పిటిసి శంకర్ పటేల్, జిల్లా కోఆప్షన్ మెంబర్ సిరాజుద్దీన్ కు పదవి విరమణ పొందిన శుభ సందర్భంగా వారికి మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ....నాయకులకు పదవులు శాశ్వతం కాదు గ్రామాలలో ప్రజలకు సేవ చేసినప్పుడు గుర్తింపు పొందచ్చని ఆయన పేర్కొన్నారు. నాయకులు ఎదగాలంటే గ్రామాలలోని ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి వారికి న్యాయం చేసినప్పుడు ఉన్నత పదవులు పొందవచ్చని సూచించారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త పాత అని తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేద్దామని కార్యకర్తలకు కోరారు.బాన్స్ వాడ నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను పార్టీలో చేరడం జరిగిందని పేర్కొన్నారు. బాన్సువాడలో ఎస్.యం.బి. ఫంక్షన్ హాల్లో 15న సోమవారం నాడు అగ్రో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ సన్మాన సభ ఏర్పాటు చేయడం జరిగిందని సభకు ఉమ్మడి మండలాల నాయకులందరూ తరలి రావాలని ఆయన కోరారు. కొయ్యగుట్ట అమరవీరుల స్తూపం నుండి ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ వరకు భారీగా బైక్ ర్యాలీ కార్ల ర్యాలీ ఉంటుందని అన్నారు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సన్మాన సభ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ మాజీ సర్పంచ్ లు పత్తి లక్ష్మణ్ ,ఎజాజ్ ఖాన్ డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్, సహకార సంఘాల చైర్మన్లు కూచి సిద్దు శాంతిస్వర్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## నేడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సభ



**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ లో మాజీ స్పీకర్ మాజీ మంత్రి బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సభను నియోజకవర్గంలోని మండలాల,గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలిరావాలని కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోరారు. ఈ సభలో రాష్ట్ర అగ్రో కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ అభినందన,సన్మాన సభ ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని పాత్రికేయులతో తెలిపారు.ఏ నెల 15న సోమవారం ఉదయం 9 గంటలకు కొయ్యగుట్ట అమరవీరుల స్తూపం నుండి ఎస్ఎంబి ఫంక్షన్ హాల్ వరకు బైక్, కార్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సకాలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ



ఇండస్ట్రీలో తొందరగా ఎదగాలంటే

# అదే షార్ట్ కట్..

మహిళలపై వేధింపులు సమాజంలో అన్నిచోట్లా ఉన్నాయి.. కానీ ఇండస్ట్రీలో ఇది కొంత ఎక్కువగా కనిపిస్తుందని ప్రముఖ సింగర్ నోయెల్ భార్య, నటి ఎస్తర్ నోరాన్హా చెప్పుకొచ్చారు. సినిమా ఇండస్ట్రీలో తొందరగా ఎదగాలనే కోరికతో ఏం చేయడానికైనా సిద్ధపడితే అడ్వాంటేజ్ తీసుకుంటారని చెప్పారు. తొందరగా పైకి రావాలని కోరుకునే వారికి అదే షార్ట్ కట్ అని అన్నారు. ఇండస్ట్రీలో మహిళలపై వేధింపులు ఎక్కువగా జరగడానికి కారణం ఇక్కడున్న పరిస్థితులేనని ఎస్తర్ వివరించారు. అవకాశాల కోసం ఏం చేయగలవు అనే వాళ్లు, అడ్వాంటేజ్ తీసుకునే వాళ్లు ఉంటారని తెలిపారు. నేనలా చేయలేను, నా దారిలో నేను వెళతాను అనుకునే వారిని ఎవరూ బలవంత పెట్టరని, ఆ ఛాయిస్ మాత్రం ఉందని తెలిపారు. తన వరకు తను టాలెంట్ ను, హార్డ్ వర్క్ ను నమ్ముకుంటానని ఎస్తర్ చెప్పారు. తన టాలెంట్ ద్వారా వచ్చే గుర్తింపునే కోరుకుంటానని స్పష్టం చేశారు.